మరీ పిల్లవాడి క్రింద జమకట్టి మాట్లాడుతాడు.

బోయ్ సీక్రెట్ బటన్ నొక్కాడు. రామ్మూర్తి టేబుల్ మీదున్న ఎర్రలైటు వెలిగింది.

ఎవరన్నా విజిటర్స్ వస్తే తెలియజేయటానికి తాము కొత్తగా ఏర్పరచిన సంకేతం అది.

మేగ్ జైన్ డ్రాయర్లోకి నెట్టి, అయిపోయిన కేస్ ఫైల్ తీసి అందులో పేజీలు తిరగేస్తూ కూర్చున్నాడు.

స్ప్రింగ్ డోర్ తెరుచుకుని బుర్రమీసాల ముసలాయన లోపలకు వచ్చాడు.

రామ్మూర్తి అతడ్ని పరీక్షగా చూశాడు. ఎదుటి వ్యక్తి ఫుల్ సూట్ లో ఉన్నాడు. చేతిలో కర్రని హుందాగా పట్టుకుని నడుస్తున్నాడు. కళ్ళకు గాగుల్స్, నెత్తిన ఈవెనింగ్ హ్యాట్. హుందాగా ఉన్నాడు. కాని అతడి రూపం చూస్తుంటే ఏదో కృత్రిమంగా గోచరించింది రామ్మూర్తికి.

"వెల్కం సర్! ప్లీజ్ టేక్ యువర్ సీట్!" అంటూ కుర్చీ చూపించాడు రామ్మూర్తి.

"థాంక్యూ!" కుర్చీలో కూర్చుంటూ అన్నాడు ఆ వ్యక్తి. "మీ పేరు సారథా? లేక రామ్మూర్తా?"

"ఐయామ్ రామ్మూర్తి! వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ?"

"ఏ ఊరు మీది? మీ అమ్మా నాన్న పేరేంటి?"

రామ్మూర్తి చిరాకుపడ్డాడు. కొంపదీసి పెళ్ళి సంబంధాల లిస్టు చేతబుచ్చుకుని రాలేదుకదా ఈయన అనుకున్నాడు.

"ఇంతకీ మీరు పెళ్ళి సంబంధంతో రాలేదుకదా?" అన్నాడు రామ్మూర్తి చిరునవ్వు నవ్వుతూ.

"హ్హా! హ్హా! భలే వాడివేనయ్యా నువ్వు!"

"ఇంతకీ తమరొచ్చిన పని చెప్పనేలేదు?" ఈ తడవ సీరియస్‌గా అడిగాడు రామ్మూర్తి.

"భయపడకండి బ్రహ్మచారిగారూ! నేను పెళ్ళిళ్ళ పేరయ్యను కానులే! ఇంతకీ నా పని చెప్పమంటావా? అయితే వినండి! సినిమాల్లో సైడ్ హీరోగా నటిస్తూ ఇప్పుడిప్పుడే ఫీల్డ్‌లోకి వస్తున్న కాశీనాథ్ పేరు వినే వుంటారు మీరు! ఈ సినీ ఫీల్డులో ఆడవాళ్ళు, అంటే గ్లామర్ క్వీన్స్ కోకొల్లలు. కనుక సహజంగా మాకు అనేకమంది ఆడవాళ్ళతో, అదే ఎక్స్‌ట్రాలతో, సినిమాల్లో కొత్తగా చేరాలని ఉత్సాహపడే అమ్మాయిలతో పరిచయం, అదే రహస్య సంబంధాలుగూడ ఉంటయ్. ఇది ఈ ఫీల్డులో అందరికీ తెలిసిన నగ్న సత్యమే. ఒకసారి నాకో కేబరే డ్యాన్సర్‌తో పరిచయం కలిగింది. ఇద్దరం నా ఫ్లాట్‌లో మూడురోజులు గడిపాం. అబ్బ! ఆమె అందం, శరీరసౌష్టవం ఏమని చెప్పనులే! నభూతో నభవిష్యతి! ఆమె పేరు స్వరూపరాణి."

"అదృష్టవంతులు! ఆమెతో ఏమన్నా పేచీ వచ్చిందా?"

"ఆమెతో పేచీ ఏంలేదు! నాకు కావలసిన సుఖాన్నిచ్చింది, తనకు కావలసిన డబ్బు పట్టుకెళ్ళింది. కాని మధ్యలో కొందరు దుర్మార్గులు నన్ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బు గుంజుతున్నారు!"

"అయితే ఇది బ్లాక్ మెయిల్ కేసన్నమాట? మిమ్మల్ని ఎవరు బెదిరిస్తున్నారు? ఆ స్వరూపరాణేనా? ఏ రకంగా బెదిరిస్తున్నది?"

"ఆ అమ్మాయి మళ్ళీ తన ముఖం చూపలేదు. ఎవడో జులాయి వెధవ, వాడి పేరేమి చెప్మా! ఆఁ భుజంగం! వాడ్ని చూస్తే పాముకన్న ఎక్కువ భయం కలిగిస్తుం

టుంది. ఎర్రటి కళ్ళు, కోరమీసాలు...”

మధ్యలో అడ్డుతగిలాడు రామ్మూర్తి. “ఎత్తు ఆరడుగులు. మనిషి నల్లగా ఉంటాడు. ఎడమ బుగ్గమీద కత్తిగాటు ఉంటుంది. వాడి పూర్తిపేరు కరటాల భుజంగం! అవునా?”

“అరె! వాడ్ని అప్పుడే పసిగట్టేశారే! వాడు మీకు తెలుసా?”

“మేం పనిచేసేది డిటెక్టివ్ పని! ఈ ఫీల్డులో అలాంటి వ్యక్తులు ఆనేపలు తారసపడుతుంటారు!” గర్వంగా అన్నాడు రామ్మూర్తి.

“ఆ రాస్కెల్ నా దగ్గర కొచ్చాడు రెండునెలల క్రితం. తను చాలా ఆపదల్లో ఉన్నట్టు, వెంటనే మూడు వేల రూపాయలు ఇవ్వమన్నాడు. ప్రస్తుతం నా సంపాదనలో మూడు వేలంటే భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే సంవత్సరానికి పది చిత్రాల్లో నటిస్తున్నాను ఇప్పుడు. పైగా పోయినేడాది నేనూ, మరో డైరక్టరూ, అదే రామదాస్ ఇద్దరం కలిసి స్వంతంగా ఒక చిత్రం తీశాం. అదీ మంచి లాభాన్ని తెచ్చిపెట్టింది.”

“రామదాస్! అంటే మూడు నాలుగు నెలలక్రితం హత్యచేయబడిన వ్యక్తేనా?”

“మీ జ్ఞాపకశక్తికి అభినందించలేకుండా ఉన్నాను. కరెక్ట్! ఆ రామదాసే! ఈ స్వరూపరాణికూడా ఆ కేసులో ఉంది. అయినా అది పోలీసుల గొడవ. ఆ రామదాసుకే ప్రమేయంలేదు! అన్నట్టు ఎక్కడ ఆగాను?”

“అదే! మీ ఆదాయం గురించి చెబుతున్నారు!”

“కరెక్ట్! గత రెండు నెలలనుంచి పాముకి పాలుపోసినట్టుగా ఆ భుజంగంగాడికి నెలకు మూడువేలు ముట్టచెప్పాను. వాడిదగ్గర నా గురించి కొన్ని ఫిల్ములున్నా

యట. వాటిని బయటపెడితే నా నటజీవితానికే అంతం కలిగించేంత ప్రమాదకరమయినవట. కనుకనే తనా రహస్యం దాచిపెట్టినందుకు నేను డబ్బు ముట్ట చెప్పా అన్నాడు."

"అర్థమయింది. మీరూ, స్వరూపరాణి ఇద్దరి శృంగారాన్ని ఘితగాడు ఫిల్మ్ తీశాడన్నమాట!"

"సరిగ్గా అదే! తనవెంట మరో వ్యక్తిని తీసుకు వచ్చాడు. అతడిపేరు కామేశం. ఏ కామేశమో గుర్తు లేదు! ఎవరయితేనేం వల్లకాటిలో రామనాథయ్య. అతడు తనచేతిలోవున్న బాక్స్‌లోంచి ఫిల్ములుతీసి చూపించాడు. వాటి ప్రింట్స్ ఇంకా ఇంటిదగ్గర ఉన్నాయని కనుక ఎటువంటి పిచ్చివేషాలు వెయ్యవద్దనీ హెచ్చరించాడు."

"ఆగండి! వన్ మినిట్! ఆ ఫోటోలు ఎక్కడ తీయబడినై!"

"నా ఫ్లాట్‌లోనే నేను ఆమెతో గడిపాను!"

"అవునా? అంటే మీ ఫ్లాట్‌లో మీకు తెలియకుండా ఫిల్మ్ కెమెరాను రహస్యంగా ఉంచారన్నమాట?"

"అవును! ఎగ్జాగ్లి సా!"

"ఇందులో స్వరూపరాణికేమైనా పాత్ర ఉందంటారా? అహం! మీ అభిప్రాయం చెప్పండి!"

"ఆమెకు ఎటువంటి ప్రమేయం లేదని నా అభిప్రాయం!"

"అదిసరే సార్! మీకు ఈ కాశీనాథ్ ఏమవుతాడు?" రామ్మూర్తి అడిగాడు.

ఆ వ్యక్తి నవ్వాడు. మరుక్షణంలో మీసాలు కాస్త గుంజేశాడు. అవి ఊడి వచ్చినయ్. నెత్తిమీద నెరసిన వెంట్రుకల్ని పట్టుకుని టోపీ లాగినట్టు తీశాడు. అది విగ్గు. ఆ విగ్గుక్రింద నల్లని శిరోజాలు నిగనిగలాడుతున్నాయ్.

"నేనే నే ఆ కాశీనాథ్‌ని! నేను ఇక్కడకు వస్తున్నట్టుగా ఎవరూ గుర్తుపట్టకూడదని ఇలా ముసలివేషంలో మేకప్ వేసుకుని వచ్చాను!"

"మీరు నిజంగా నటనలో ప్రజ్ఞావంతులు! మిమ్మల్ని పర్సనల్‌గా కలుసుకున్నందుకు, మీకు సహాయం చేయవలసిన అవసరం మాకు రావటం మా అదృష్టం!" రామ్మూర్తి సంతోషంగా అన్నాడు.

"ఆఁ... అసలు విషయానికి వద్దాం! ఇప్పుడా భుజంగం గాడు తన రేటుని పదివేలకు పెంచాడు. పదివేలు! చూస్తూ చూస్తూ పదివేలు ఎలా బూడిదపాలు చెయ్యగలం! రేపు మళ్ళీ రేటు పెంచవచ్చు. అందుకే మీ దగ్గరకు వచ్చాను."

"బాగానే ఉంది! కాని మీరు ఈ విషయమై పోలీసులకు కంప్లెయింట్ ఇస్తే బాగుండేదేమో!"

"అలా చేస్తే ఇంకేమన్నా ఉందా? ఆ భుజంగం గాడు కటకటాల్లోకి వెళ్ళినాగాని ఆ ఫిల్ము తాలూకు ఇతర ప్రింటులు వెండితెర కెక్కగలవని బెదిరించాడు. ఎన్నో ఏళ్లుగా ఈ ఫీల్డులో అనేక శ్రమలకోర్చి నిలదొక్కుకుని ఇప్పుడిప్పుడే తారాపథాని కెగ్రాకుతున్న నేను నా భవిష్యత్తును చేజేతులా పాడుచేసుకోవటం ఇష్టం లేదు. అంతేకాదు. ప్రఖ్యాత హీరోయిన్ మణిమాల నన్ను వివాహమాడే ఆలోచనలో ఉంది. ఆమె లక్షలకు అధికారిణి. మేమిద్దరం భార్యాభర్తలమైతే ఆమె నటించే ప్రతి సినిమాలోనూ నేను హీరోగా అవకాశం తథ్యం!"

"సరే! అసలు పాయింట్‌కి వద్దాం! స్వరూపరాణికీ ఈ బ్లాక్ మెయిల్‌కీ ఏమన్నా సంబంధం ఉందా?"

"ఆ ప్రశ్న ఇందాకే అడిగారు కదా?"

"మళ్ళీ అడుగుతున్నాను చెప్పండి!"

అని అంటాడు. ఆ వ్యక్తికి ఆ పైకాన్ని కవరులో పెట్టి అందజేస్తాను.''

''అలాగా?''

''క్రితంసారి ఆ వచ్చిన వ్యక్తి చెప్పాడు, వచ్చే నెల నుంచి పదివేలివ్వాలనీ, లేకపోతే తాము చాల కష్టాల పాలవుతామనీ అన్నాడు.''

''మీరేం చెప్పారు?''

''ఆలోచించి చెబుతానన్నాను. ఇప్పుడు మీరు చెయ్యాల్సినపని ఏమిటంటే ఆ భుజంగంగాడి రహస్యాల్ని ఛేధించి ఆ ఫీల్మ్సల్ని నా కప్పగించేటట్టు చేయాలి. ఇదిగో మీ ఫీజు క్రింద అడ్వాన్సుగా ఇస్తున్నాను.''

అంటూ జేబులోంచి చెక్ బుక్ తీసి పదివేల రూపాయలకు చెక్ రాసిచ్చాడు కాశీనాథ్.

# 2

సారథిగూడ లేకుండాపోయాడు సమయానికి. తను సారథి గైడెన్స్ క్రింద పనిచేయటమేగాని స్వతంత్రంగా ఏ కేసూ శోధించలేదు. ఇప్పుడు కాశీనాథ్ కేసు తనకు నూతన అనుభవం అనుకున్నాడు రామ్మూర్తి.

స్వరూపరాణితో తన ఇన్వెస్టిగేషన్ మొదలెట్టాలా? కాశీనాథ్ తో విడాకులిచ్చిన భార్యని ఎంక్వయిరీ చెయ్యాలా? లేక భుజంగం పుట్టలోకి తవ్వి చూడాలా?

టేబుల్ మీద లైటు మళ్ళీ వెలిగింది. విజిటర్స్ని లోపలకి ప్రవేశ పెట్టమన్నట్టు జవాబుగా బెల్ మ్రోగింది బయట.

రామ్మూర్తి కళ్ళు చెదిరిపోయినయ్ మబ్బులుపట్టిన ఆకాశంలో మెరుపు తీగను చూసినట్టుగా. అంత అందమైన యువతి లోపలకు ప్రవేశించింది.

''మీ ఆఫీసు రూమ్లో మాట్లాడాలంటే నా కెందుకో

భయమేస్తోంది. ప్రయివేట్ రూమ్ ఉందా? అక్కడ మాట్లాడతాను!" అంది ఆమె ఒగరుస్తూ. ఆమె ఆయాసంతో రొప్పుతుంటే ఎత్తైన ఆమె వక్షోజాలు ఎగిరెగిరి పడుతున్నయ్.

బోయ్‌ని కేకేసి తనను కాస్సేపటిదాకా డిస్టర్బ్ చెయ్యొద్దని చెప్పి ఆ కన్సల్టింగ్ రూమ్ ప్రక్కనేవున్న తన రెస్టురూమ్‌లోకి నడిచాడు రామ్మూర్తి మంత్రముగ్ధుడిలా. అతడి వెనుకే ఆమెగూడ నడిచింది.

సోఫా కమ్ బెడ్ మీద ఆమె తన హ్యాండ్ బాగ్ ని విసిరేసి దాని ప్రక్కనే తనూ కూలబడింది.

"ఇక చెప్పండి మాడమ్! నేను ఒక కేసు గురించి బయటకు వెళ్ళబోతున్నాను. ఇంతలో మీరు వచ్చారు!" అన్నాడు రామ్మూర్తి. తన పనేమిటో త్వరగా తేల్చేయమన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది అతని మాటల్లో.

"లాయర్ రాజారావు చెప్పాడు మీ ఫరమ్ గురించి. నా పేరు స్వరూపరాణి!"

రామ్మూర్తి ఉలిక్కిపడ్డాడు. "ఏమన్నారు మీ పేరు?"

"స్వరూపరాణి! నేను హోటల్ ఇంపీరియల్‌లో కేబరే డ్యాన్సర్ని. ఇప్పుడు అక్కడ లేననుకోండి!"

"స్ట్రిప్‌టీజ్ గూడానా?"

"అంతకన్నా ఘోరం! స్నేక్ డ్యాన్సర్ని!"

పాముని చూసి బెదిరినట్టుగా అదిరిపడ్డాడు రామ్మూర్తి.

"అంటే! నాకర్థంకావటంలేదు మీరేమంటున్నారో!"

"ఏముంది మహాశయా! నా నగ్న శరీరంమీద రెండు పాముల్ని వదుల్తారు. అవి అటు ఇటు ప్రాకుతుంటాయి. అవి క్రిందపడిపోకుండా జాగ్రత్తపడుతూనే మరోవైపు మ్యూజిక్‌కి అనుగుణంగా డ్యాన్సు చెయ్యాలి. మీ వల్ల నాకు సహాయం కావాలి! మీ పేరు?"

"రామ్మూర్తి!"

"చూడండి రామ్మూర్తిగారూ! కొందరు దుండగులు నన్ను చంపాలని చూస్తున్నారు. నాకు రక్షణ కావాలి. వాళ్ళనుండి నన్ను కాపాడగల బలిష్ఠమైన అండ కావాలి."

నిలబడి ఆమె మాటల్ని వింటున్న రామ్మూర్తి మెరుపులా ఆమె దగ్గరకు చేరి ఆమెను తన చేతులతో కౌగలించుకుని గట్టిగా ఆమెను తనకేసి అదుముకున్నాడు.

"వదలండి! ఏమిటిది?" ఆమె గింజుకుంది.

రామ్మూర్తి ఆమెను వదిలేశాడు. "బలిష్ఠమైన అండ కావాలన్నారు గదా? అందుకే నా బలాన్ని చవి చూపించాను మీకు" అన్నాడు నవ్వుతూ.

"భలేవారే మీరు! చూసి రమ్మంటే కాల్చి వచ్చేలా గున్నారు" అంటూ ఆమె తన రిస్టువాచీ చూసుకుంది.

"అరె! అప్పుడే రెండయిందే! నేను వెళ్ళిపోవాలి. మీరు నా కేసుని తప్పక తీసుకోండి. రేపు ఉదయం ఎనిమిది గంటలకు నా ఫ్లాట్‌కి రండి. అన్ని విషయాలు వివరంగా చెబుతాను మీకు. రేపు సాయంత్రంనించి నాకు ఆఫ్. ఇదుగో అడ్రసు!" అంటూ ఆమె అడ్రసున్న కార్డు ఇచ్చింది. లేచి గబగబా వాకిలిదాకా వెళ్ళి "అయ్యో నా మతిమండ! మీ ఫీజు ఇవ్వటం మరచిపోయేను" అంటూ వెనక్కి వచ్చింది. హ్యాండ్ బ్యాగ్ ఓపెన్ చేసింది. అందులోంచి ఇరవయి రూపాయల నోట్లకట్టను తీసి అతడిచేతిలో ఉంచి ఎంత త్వరగా వచ్చిందో అంత త్వరగా అదృశ్యమైపోయింది.

రామ్మూర్తి ఆమె ఇచ్చివెళ్ళిన అడ్రసువంకా, నోట్ల కట్టవంకా చూస్తూ నిలుచుండిపోయాడు. ఆఫ్టరాల్, ఒక కేబరే డ్యాన్సరు తన ఫీజు క్రింద రెండువేల రూపాయలు

ఇవ్వటమా? ఇదేదో పెద్ద మిస్టరీలాగుందే! రేపుదయం ఆమె ఇంటికివెళ్ళి ఈ మిస్టరీని ఛేదించి పారెయ్యాలి.

## 3

కాశీనాథ్ కేసుని ఎక్కడ మొదలెట్టాలి? అతడి భార్యను ముందు కలుసుకుంటే!

జేబులోంచి అడ్రసుతీసి మరోసారి చూశాడు.

"విక్కీ" స్కూటర్ స్టార్ట్ చేసి బయలుదేరాడు.

ఆ కాలనీ చాల అందంగా ఉంది. పెద్ద పెద్ద ఆఫీసర్లు డాక్టర్లు ఉన్నట్టున్నారు. బంగళాలన్నీ ఎంతో ఆకర్షణీయంగానూ, మోడరన్ గానూ ఉన్నయ్. ఇంటి నెంబర్లు చూస్తూ ఒక బంగళాముందు ఆగాడు. స్కూటర్కి తాళంవేసి కాలింగ్ బెల్ నొక్కాడు.

"ఎవరూ?" అంటూ ఎవరో ఆడగొంతు వినిపించింది.

మరుక్షణంలో తలుపు తెరిచిన వ్యక్తిని చూసి రామ్మూర్తి ఆశ్చర్యపోయాడు. ఆమె మరెవరోకాదు, స్వరూపరాణి.

"హలో! మీ రిక్కడున్నారేమిటి?" అని అడిగాడు.

"కాశీనాథ్ భార్య నాకు ఫ్రెండ్" అంది ఆమె.

"కాశీనాథ్ వచ్చారా?"

"లేదండి! ఉదయం అనంగా బయటకు వెళ్ళారు. ఇంకా రాలేదు."

"ఆయన భార్యతో కొంచెం మాట్లాడాలి!"

"రండి! లోపలకు రండి! ఆమెను పిలుస్తాను" అంటూ లోపలకు దారితీసింది స్వరూపరాణి.

"ఎవరే ఆ వచ్చింది!" బెడ్ రూమ్‌లోంచి ఆడగొంతు వినిపించింది.

స్వరూపరాణి జుట్టు చెదిరిపోయి ఉంది. ఒంటిమీద

గుడ్డలు అదరాబాదరాగా అప్పుడే ఒంటికి చుట్టబెట్టుకున్నట్టుగా ఉన్నయ్.

"నీతోటే పనుందట! ఇటురా ఒకసారి!" అంది స్వరూపరాణి అద్దంలో చూసి తనజుట్టు సరిచేసుకుంటూ.

కాశీనాథ్ భార్య రాగిణి బెడ్ మీదనుంచి అయిష్టంగానే లేచివచ్చింది. ఆమెగూడ మంచి అందగత్తె. రేగిపోయిన కురుల్ని సరిచేసుకుని హాల్లోకి వచ్చింది.

"నువ్వెక్కడకే పోతున్నావ్?" అని అడిగింది రాగిణి, బయటకెళ్ళబోతున్న స్వరూపరాణివంక చూస్తూ.

"నాకు పనివుందని ఇందాకనే చెప్పాను గదా! డిటెక్టివ్ గారూ! రేపు నన్ను కలుస్తారు గదూ తప్పకుండా!" అంది స్వరూపరాణి.

"ష్యూర్! ష్యూర్!" అన్నాడు రామ్మూర్తి.

వెళ్ళిపోతున్న స్వరూపరాణివైపే చూస్తూ అన్నది రాగిణి. "మొత్తానికి అసాధ్యురాలు. నీలాంటి కుర్రాళ్ళను ఇట్టే పట్టేసుంది."

రామ్మూర్తి ఆమెవంకే చూస్తూ కూర్చున్నాడు.

"ఏమిటా వెర్రిచూపు! ఆడదాన్ని ఎరగనట్టు చూస్తావేం!" అంటూ రాగిణి విరగబడి నవ్వింది.

రామ్మూర్తి తనను తాను సంబాళించుకున్నాడు.

"అయామ్ సారీ! నా పేరు మిస్టర్ రామ్మూర్తి. ప్రైవేట్ డిటెక్టివ్ ని. కొంత సమాచారంకోసం వచ్చాను."

"ఓహో! అదా సంగతి! స్వరూపరాణి మిమ్మల్ని ఇక్కడికి ఇన్ వయిట్ చేసిందేమో జల్సా చేయటానికి అనుకున్నాను" అంది మళ్ళీ పకపక నవ్వుతూ.

ఆమె చూపుల్లోనూ, నవ్వుల్లోనూ మగవాళ్ళను ఆకర్షించే శక్తి ఉందని గ్రహించాడు రామ్మూర్తి. తనుగూడ ఆమె కామదాహంలో పడి బూడిదైపోతాదేమో

డిటెక్టివ్ లకూ ఆశబ్దం చాలా పరిచితం. రెండుసార్లు పిస్తోలు పేలిన శబ్దం అది.

## 4

రామ్మూర్తి స్ప్రింగ్ లా పైకిలేచి కారిడార్ లోకి పరుగెత్తాడు.

బూట్లశబ్దం విని ఆగంతకుడు గభాల్న తలపైకెత్తి చూశాడు. ఎదురుగా రామ్మూర్తి పరుగెత్తుకొస్తున్నాడు. లోపల ఎవరూ లేరని అతను ఇప్పటిదాకా అనుకుంటున్నాడేమో, ఇప్పుడీ హఠాత్సంఘటనకు అదిరిపోయాడు. తన చేతిలో పిస్టల్ ఉన్నదన్న విషయమే మరచిపోయి ఎదురుగా కనిపించే మెట్లపైకి చరచరా పారిపోయాడు.

రామ్మూర్తి అతడి వెంటబడ్డాడు. పిస్టల్ చేతిలో ఉన్నవ్యక్తి వెంట పరుగెత్తటం ఎంత ప్రమాదకరమో తెలిసినా, మోటుగా అతడి వెనకనే తరుముతున్నాడు.

హంతకుడు టెర్రెస్ మీదకు వెళ్ళి అక్కడ్నుంచి డ్రెయినేజ్ పైప్ని పట్టుకుని క్రిందకు జారుదామనుకున్నాడేమో, కాని రామ్మూర్తి అతడ్ని వెనుకనుంచి గట్టిగా వాటేసుకుని పిస్టల్ ఉన్న చేతిరిస్ట్ చుట్టూ తన ఉక్కు పిడికిలి బిగించాడు. ఆ చేతిని అలానే గోడకు దభీదభీమని బాదాడు. అతడి చేతిలోని పిస్టల్ కింద పడిపోయింది. దాంతో ఆ వ్యక్తికి కోపం వచ్చింది. వెనక్కు తిరిగి అతడిమీద కలియబడ్డాడు.

ఆగంతకుడు రామ్మూర్తి గడ్డంక్రింద బలంగా గుద్దాడు. రామ్మూర్తి తమాయించుకుని అతడి పొట్టలో వెంటవెంటనే కుమ్మాడు. గిర్రున పక్కకు తిరిగాడు ఆగంతకుడు. రామ్మూర్తి బలంగా తన్నాడు. రామ్మూర్తి బ్యాలెన్స్ తప్పి నేలమీద పడిపోయాడు. అతడిమీదకు ఎగిరి దూకాడు హంతకుడు.

రామ్మూర్తి మెరుపులా తన రెండు కాళ్ళూ గాలిలో పైకెత్తి తన మీదకు వస్తున్న వ్యక్తిని ఎగరగొట్టాడు. హంతకుడు అవతల పడిపోయాడు. రామ్మూర్తి అతడి మీదకు నేలమీద పొర్లాడుతూనే చేరాడు. రెండు చేతులతో దభీదభీమని అతడి ముఖంమీద, గడ్డంక్రిందా గుద్దులవర్షం కురిపించాడు. అతగాడి నోట్లోనుంచి రక్తం కారింది.

స్పృహ తప్పిపోయిన వాడిలా కళ్ళు మూసుకుని తల వాల్చేశాడు.

రామ్మూర్తి అతడి మీదనుంచి లేచాడు. ఎవరో తరుముతున్నంత వేగంతో కారిడార్లోకి పరుగెత్తాడు.

కారిడార్లో రాగిణి లేదు. ఆమె అక్కడ్నుంచి నేల మీద ప్రాకుతూ డ్రాయింగ్ రూమ్లోకి వెళ్ళినట్టుగా రక్తపు చార కనిపిస్తోంది. ఆ చార వెంటనే వెళ్ళాడు రామ్మూర్తి.

డ్రాయింగ్ రూమ్లో టెలిఫోన్కు చేరువలో రాగిణి నేలమీద పడి ఉంది. ఆమె టెలిఫోన్ అందుకోవాలనే ప్రయత్నంలోనే స్పృహ తప్పిపోయినట్టుగా ఉంది.

రామ్మూర్తి రిసీవరెత్తి పోలీస్ స్టేషన్కి రింగ్ చేశాడు.

"హలో ఇన్స్పెక్టర్! నేను రామ్మూర్తి మాట్లాడుతున్నాను. మీరు వెంటనే రావాలి. అంబులెన్స్ కూడ తెప్పించండి. ఇదిగో అడ్రను చెబుతున్నాను" అంటూ అడ్రను చెప్పి ఫోన్ పెట్టేశాడు.

రామ్మూర్తి, రాగిణివద్దకు నడిచి ఆమె ముక్కుదగ్గర వేలుంచాడు. ఇంకా శ్వాస ఆడుతోంది. ఆమె మెడ దగ్గరా, ఎడమ రొమ్ముకు రెండంగుళాల క్రిందా బుల్లెట్ గాయాల్లోంచి రక్తం కారుతోంది.

ఎదురుగా హ్యాంగర్ మీద కనిపించిన టవల్ అందుకుని

వాష్ బేసిన్ దగ్గర టాప్ త్రిప్పి దాన్ని బాగా తడిపాడు. తెల్లగా పిండి దాంతో ఆమె గాయాల్ని అదిమిపెట్టి ఉంచాడు. రెండు కొనలతో రెండు గాయాల్ని కప్పి వేశాడు.

అతని తొడపై తల ఆన్చి రాగిణి అచేతనంగా చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది.

వాకిట్లో వ్యాన్ ఆగిన చప్పుడయింది. బూట్లచప్పుళ్ళు దగ్గరైనై క్రమేపీ. తలుపు తోసుకుని లోపలకు వచ్చిన మొదటి వ్యక్తి ఇన్స్పెక్టర్ రాజారావు.

అతడు లోపలకు రావటం తన ఒడిలో ఉన్న రాగిణి తల వాల్చేయటం ఒకేసారి జరిగినయ్.

"బ్యాడ్ లక్ ఇన్స్పెక్టర్! అంబులెన్స్ సమయానికి రాకపోవటంతో ఆమెకు ప్రాణాపాయం కలిగింది. ఈమెను ప్రక్కకు జరిపి నన్ను లేవదీయండి. కూర్చుని కూర్చుని కాలు తిమ్మిరెక్కింది" అన్నాడు రామ్మూర్తి.

"జస్ట్ ఎమినిట్! ఫోటోగ్రాఫర్ని ఒక షాట్ తియ్యనివ్వు!" అంటూ ఇన్స్పెక్టర్ ఫోటోగ్రాఫర్ కేసి చూశాడు.

మరుక్షణంలో ఫ్లాష్ కెమేరా క్లిక్ మంది. ఫ్లాష్లైటు వెలిగి ఆరిపోయింది.

"నో! మిస్టర్! నీవు లేవచ్చు! టూనాట్ ఫోర్! హెల్ప్ హిమ్!"

రామ్మూర్తికి మరో పోలీసు చేయూత నివ్వగా మెల్లిగా లేచాడు. ప్రక్కగా ఉన్న కుర్చీలో కూలబడ్డాడు.

ఇన్స్పెక్టర్, రామ్మూర్తి వాలకంచూసి బయటనుంచి కోకోకోలా తెప్పించి ఇచ్చాడు.

"థాంక్యూ ఇన్స్పెక్టర్!" అన్నాడు రామ్మూర్తి

అతగాడు పారిపోయిన ఆనవాళ్ళుగూడ దొరకలేదు.

"ఇంతకీ నీచేత దెబ్బలుతిన్న కామేశ్వరావు ఎలా మాయమయ్యాడంటావ్?"

"అదే నాకూ అంతుపట్టడంలేదు. కాకపోతే ఒకటి జరిగి ఉండవచ్చు. హంతకుడు ఒక్కడేవచ్చి ఉండడు. అతడూ మరో వ్యక్తీ కలిసివచ్చి ఉంటారు. హంతకుడు లోపలకు రాగా రెండో మనిషి రోడ్డుమీదనే ఏ టాక్సీనో సిద్ధంచేసి కాచుకుని ఉండి ఉంటాడు. ఎంతసేపటికీ లోపలకు వెళ్ళిన వ్యక్తి రాకపోయేసరికి అతగాడూ లోపలకు వచ్చి ఉంటాడు. నేను రాగిణిని ఒళ్ళో కూర్చోపెట్టుకుని ఉన్నానేమో పరాకుగా ఉండి ఉంటాను. అతడు సరాసరి మెట్లెక్కి పైకివెళ్ళి ఆ వ్యక్తిని లేవదీసుకుని వెళ్ళిపోయి ఉండాలి!"

రాజారావు నవ్వాడు. "నీవు చెప్పినదంతా నిజమే అయివుంటే ఊహాగూడ కరెక్టే అయివుండాలి! మొత్తానికి మీ గురువుగారి ట్రెయినింగ్ వృథాపోలేదు" అన్నాడు.

"ఎందుకైనా మంచిది. మీ కానిస్టేబుల్స్‌ని హాస్పిటల్స్ అన్నింటినీ ఒకసారి చెక్ చెయ్యమనండి. నా చేత దెబ్బలు తిన్న వ్యక్తి తప్పకుండా డాక్టరు దగ్గరకు వెడతాడు, గాయాలను కట్టుకట్టించుకోటానికి."

"అలాగే."

"సో ఇట్సాల్ రైట్! నేను మళ్ళీ సాయంత్రం కలుస్తాను సార్! ఈ లోపల హంతకుడి ఆచూకీ తీయటానికి నేను ప్రయత్నిస్తాను. మీ దృష్టిలో ఒకరకంగా నేనూ అనుమానితుడ్నే గదా?"

"డోంట్ వర్రీ ఎబౌట్ ఇట్!"

రామ్మూర్తి బయటకు వచ్చాడు.

జేబులోంచి సిగరెట్ కేస్ తీశాడు. అందులోనుంచి

ఒక సిగరెట్ లాగి లైటర్ని వెలిగించి సిగరెట్ అంటించాడు.

కాశీనాథ్! అతడే తన్నీ ఇరకాటంలోకి తెచ్చిన వ్యక్తి. అతన్నే అంటిపెట్టుకుని ఉన్న రాగిణిని వదిలించుకోవటానికి అతడే ఈ ప్లాన్ వెయ్యలేదుగదా! ఒకసారి అతడ్ని చూసివస్తే బాగుండును అనుకున్నాడు.

# 5

"సారీ కాశీనాథ్ గారూ! రాగిణి అకాల మరణానికి చాల చింతిస్తున్నాను!" అన్నాడు రామ్మూర్తి.

"నన్ను ఇంత త్వరగా వదిలిపోతుందని నేనూ అనుకోలేదు రామ్మూర్తిగారూ! విడాకులిచ్చినా ఆమెను నేను ఎందుకు వదిలిపెట్టలేదనుకున్నారు! ఆమె నా ఆరాధ్య రాణి. నా సుఖంకోసం ఏదైనా చెయ్యటానికి ఆమె ఎల్లప్పుడూ సిద్ధమే. స్వరూపరాణిని నాకు పరిచయం చేసింది ఆమే!" అంటూ కాశీనాథ్ వాపోయాడు.

"పోనీ బాబాయ్! ఏడ్చి ఏడ్చి నీ ఆరోగ్యం పాడు చేసుకోకు!" అంటూ అనునయించాడు కుర్రాడెవరో!

అతడివంక చూశాడు రామ్మూర్తి. సన్నగా టి. బీ. పేషెంట్లా ఉన్న కుర్రాడు కళ్ళల్లో ప్రాణాలు పెట్టుకుని కాశీనాథ్ కి ఎదురుగుండా సోఫాలో కూర్చున్నాడు. అతగాడికి పాతికేళ్ళు ఉండవచ్చు!

"ఇతనెవరండీ!"

"రాగిణికి మొదటి వివాహపు సంతానం. అంటే భర్త పోయిన రాగిణిని నేను పునర్వివాహం చేసుకున్నాను. ఇతడూ మాతోటే ఉంటాడు. పాపం! మెంటల్ గా వీక్! ఎప్పుడూ అస్వస్థతగా ఉంటాడు."

"బాబాయ్! ఇక నాకు సెలవిప్పిస్తావా?" అన్నాడు కుర్రాడు.

